కొత్తూరు సుబ్బరాయుని అన్నదానమునకు
రూ.. 1.11 లక్షలు విరాళం..!

ఆంధ్ర ప్రగతి ఎస్ కొత్తూరు. పాణ్యం. నవంబర్ 16:
ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్వహించబడుతున్న నిత్యాన్నదానమునకు 1 లక్ష 11 వేల 669 రూపాయలు ఆదివారం భక్తులు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. గుంటూరు పట్టణము కు చెందిన శ్రీ భువనేశ్వరి ట్రేడర్స్ అధినేత వనుకూరి శ్రీనివాస్ రెడ్డి, ధర్మపత్ని సుహాసిని, కుమారులు, కుమార్తె తేజ ధర్మారెడ్డి, భువనిక వారి కుటుంబ సభ్యులకు స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 1,11,669 రూపాయలు విరాళంగా ఇచ్చారని, అదేవిధంగా ఆలయ అభివృద్ధి నిమిత్తం పాణ్యం మండలం, పసురపాడు గ్రామానికి చెందిన చాకిరెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి 20,020 రూపాయలు విరాళంగా సమర్పించారని, దాతలకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించి ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, సప్లయర్స్ రమణ, దాత కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు సుబ్బరాయునిలో
కార్తీక మాస ఆదివారం రోజున ప్రత్యేక పూజలు..!

-దాతలు సహకారంతో వేలాదిమంది భక్తులకు ప్రసాదం పంపిణీ. -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.

ఆంధ్ర ప్రగతి పాణ్యం ఎస్.కొత్తూరు.నవంబర్ 16:
పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో కార్తీక మాస ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి గందం అభిషేక పూజలు, మహా రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా

ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ సర్వ మంగళకర మాసమైన కార్తీక మాసమును పురస్కరించుకుని కొత్తూరు సుబ్బరాయునిలో ఉదయం నుంచి భక్తులు మరియు అయ్యప్ప, శివ స్వాములు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన వేలాదిమంది స్వామివారి భక్తులకు దాతల సహకారంతో ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.

రజక సంఘం ఆధ్వర్యంలో వైభవంగా
కార్తీక వన భోజనం కార్యక్రమం.

హాజరైన గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఎన్ఎండి ఫయాజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16:
రజక సంఘం, నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమాన్ని స్థానిక ప్రథమనంది దేవస్థానంలోని కల్యాణ మండపం నందు సోదర భావంతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్.ఎం.డి. ఫయాజ్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దోబీ ఘాట్ మహాసంఘ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లల శ్రీరాములు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ... "రజక సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస పవిత్రతను తెలియజేస్తూ, సోదర భావాన్ని పెంచే విధంగా ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన సంఘం నాయకులకు, సభ్యులకు నా హృదయపూర్వక అభినందనల తెలియజేశారు. మీరంతా ఇలా ఒకే వేదికపై కలిసి, భక్తిశ్రద్ధలతో వనభోజనాలు చేసుకోవడం నిజంగా ఆనందదాయకమని, రజక సామాజిక వర్గం అంటే కష్టాన్ని నమ్ముకుని, తమ నిబద్ధతతో సమాజ అభివృద్ధికి పాటుపడే వర్గం అన్నారు. ఈ సందర్భంగా మీరంతా సంఘటితంగా ఉండాలని, మీ ఐక్యతను చాటిచెప్పాలని కోరుకుంటున్నాను అని, ఐక్యతలోనే నిజమైన బలం, అభివృద్ధి దాగి ఉండన్నారు. టీడీపీ రాష్ట్ర యువ నాయకుడిగా, నంద్యాల బిడ్డగా మీకు నేను హామీ ఇస్తున్నాను అని మీ సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన ఏ సమస్య అయినా నా దృష్టికి తీసుకురండి. మీ పిల్లల విద్య, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, అలాగే మీ సామాజిక వర్గానికి రావాల్సిన ప్రభుత్వ పథకాలు, హక్కుల విషయంలో నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని . సామాజిక వర్గ అభివృద్ధికి పాటుపడే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు నా సంపూర్ణ సహకారం ఉంటుందని. ఈ పవిత్ర కార్తీక మాసంలో స్వామి

ఆశీస్సులు మీ అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఈ వనభోజన కార్యక్రమాన్ని నన్ను ఆహ్వానించిన మీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.
ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, ఏవిఆర్ ప్రసాద్ , తులసి రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ, గోవిందు నాయుడు, జిల్లాల శ్రీదేవి, మహేంద్ర మరియు పెద్ద ఎత్తున సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ.

జిల్లా ఎయిడ్స్ కుష్టు మరియు క్షయ నివారణ అధికారి శ్రీమతి శారద బాయ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 16: కుష్టు వ్యాధి ఇంటింటి సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. నంద్యాల పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో కుష్టు ఎయిడ్స్ క్షయ వ్యాధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే 17-11బి2025 నుండి 30-11-2025 వరకు పగడ్బందిగా చేయాలని నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ మరియు జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు క్షయ నివారణాధికారి శ్రీమతి శారదా బాయి వైద్య సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఈ లెప్రసి కేసు డిటెక్షన్ కాంపెయిన్ సర్వే కొరకు ఒక ఆశా కార్యకర్త మరియు ఒక మేల్ వాలంటీర్ ను టీమ్ గా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా వీళ్ళు ప్రతి ఇంటింటికి వెళ్ళి కుటుంబ సభ్యుల్లో ఆడ వారికి ఆశా కార్యకర్త, మగవారికి మేల్ వాలంటీర్ పరీక్షించి, అనుమానిత కేసులను గుర్తించి, మెడికల్ ఆఫీసర్ చే నిర్ధారణ చేసి, గుర్తించిన వ్యాధిగ్రస్తులకు బహుళ ఔషధ చికిత్సా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఏఎన్ఎం, సూపర్ విజిరి స్టాఫ్ మరియు మెడికల్ ఆఫీసర్స్ కు కూడా శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ అందరూ పర్యవేక్షిస్తారని తెలియచేశారు. ఇందుకొరకు కుష్టు వ్యాధిని తొలిదశలోనే గుర్తించి,మందులు ఇవ్వడం వలన అంగవైకల్యం అరికట్టడం మరియు కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి, ఈ ఎల్ సి డి సి సర్వే కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.